# ఏ ఊరురా బాబా

వ్యోమ




ఒక పుస్తకం రాయాలని. ఇంటి దగ్గర ప్రశాంతంగా లేదు. ఏదైనా పొరుగూరు పోయి, కొన్నాళ్ళక్కడ ఒంటరిగా వుండి రాసుకుందాం అనుకుని తిరువణ్ణామలైవెళ్ళా. అక్కడ ఓ బసలో వున్నా, భోజనానికి, టిఫిన్‌కి దగ్గరలోనే ఓ అరవ దంపతులు నడుపుతున్న మెస్సుంది. వేళకక్కడికి వెళ్ళి, తిని వచ్చి నా బసలో నా పని నేను చూసుకుంటున్నా.

మెస్సులో నా పక్కన భోజనానికి కూర్చున్న వ్యక్తిని రెండు మూడు రోజులుగా అక్కడికి రావడం చూస్తున్నా. ఆ రోజు వారే నమస్కారం అన్నారు. నేను ప్రతి నమస్కారం చేశా.


చిరునవ్వుతో ఎక్కడినుంచి వచ్చారు అన్నారు ఇంగ్లీషులో. ఆంధ్రానించి- ఇంగ్లీషులోనే సమాధానం చెప్పా. ఎక్కడ, హైద్రాబాద్ నించా- తెలుగులో అడిగారు. లేదండి బెజవాడ ప్రాంతం- తెలుగులో సమాధానం చెప్పా

## గాడిదోపాఖ్యానం

కొన్నాళ్లు విశ్వనాధవారు మచిలీపట్నంలో వున్నారు. ఓరోజు ఒకాయన కొత్తగా వాళ్ల వూరు వచ్చాడు . అప్పట్లో మచిలీపట్నంలో గాడిదలు ఎక్కువగా తిరిగేవట. ఆ వచ్చినాయన "ఏమిటి సారూ! మీ ఊరినిండా గాడిదల్లే వున్నట్లుందే!" అన్నాడు కాస్త వ్యంగంగా.

"ప్చ్.. ఇక్కడున్నవి తక్కువే సుమండీ. కాకపోతే అప్పుడప్పుడు వేరే వూళ్ల గాడిదలు ఇక్కడికొస్తుంటాయ్" అని రిటార్ట్ ఇచ్చేసరికి, ఆ కొత్త వ్యక్తి ముఖంలో రంగులు మారిపోయాయి.

—సేకరణ: చెన్నాప్రగడ




– నాకు తెలుసులెండి, బెజవాడ

– మీరెక్కడ నుంచి

– బెంగుళూరు

– ఏం చేస్తూ వుంటారు

– యూనివర్శిటీలో ప్రొఫెసర్‌గా పనిచేసి రిటైరయ్యాను. ఇక్కడే సెటిలయ్యాం. బెంగుళూరులో కూడా మాకు ఇల్లుంది. పిల్లలక్కడే వుంటారు. నా మిసెస్ అక్కడికే పిల్లల దగ్గరకెళ్లింది కొన్నాళ్లపాటు వుండి రావడానికి అందుకని మెస్సులో తింటున్నా.

– మీరు తెలుగు వారా

– లేదు. కన్నడిగుడనే. కాని తెలుగు తెలుసు.

– మీ పేరు

– జయదేవ్

తర్వాత కనిపించినప్పుడల్లా మాట్లాడుకునే వాళ్ళం. జయదేవ్ గారికి కర్ణాటక సంగీతంలో ప్రవేశముంది. ఈ మధ్య కన్నడంలో ఏదో కీర్తనల పుస్తకం రాశారట. వారి భార్య సంగీత కచేరీలు కూడా ఇస్తుందట.

– మీకు కన్నడం వచ్చా, అడిగారు జయదేవ్

– రాదండి. అరవం కొంజం కొంజం తెరియుం

– కన్నడం తెలిస్తే నేను రాసిన పుస్తకం ఒకటి మీకు ఇద్దామని. సంగీతం ప్రపంచ భాష. త్యాగరాజస్వామి తెలుగు భాషలో, కర్నాటక సంగీతంతో, తమిళ ప్రాంతంలో వుండి సంగీతం ఆలపించారు. గొప్ప సమన్వయం, ఏమంటారు

– అవును. నిజానికి విశ్వమంతా ఒకే యూనిట్ కదండీ అన్నా.

క్రమంగా ఆ మెస్సుకొచ్చే మరికొంతమంది పరిచయమయ్యారు.

ఉన్నికృష్ణన్ అక్కడే సెటిలయిన మళయాళీ బ్రహ్మచారి. సంతానం రిటైరైన రైల్వే ఉద్యోగి చెన్నైనించి వచ్చారు. అక్కడే సెటిలవ్వాలని ఆలోచిస్తున్నారు. మెహతా యాత్ర కోసం వచ్చారు, ఢిల్లీ ప్రాంతం వారు. కొన్నాళ్ళపాటు యిక్కడే వుందామనుకుంటు న్నారు. అపర్ణ కలకత్తానించి వచ్చారు. ఆమె మేనత్త మదనపల్లిలో వుంటే ఆమెను కలుపుకుని వచ్చింది. కొన్నాళ్ళపాటు యిక్కడ గడపడానికి. గ్రేస్ కెల్లీ భారతదేశం సందర్శించడానికి స్విట్జర్లాండ్ నించి వచ్చారు. ఏదో క్రైస్తవ సేవా సంస్థలో పనిచేయడానికి బ్రెజిల్ నించి శాంటియాగో, కేరళ నించి సెబాస్టియన్ ఈ మధ్యనే వచ్చారు. బసవణ్ణ కర్ణాటక వాసి. కారణాంతరాల వల్ల ఉద్యోగం నించి సస్పెండయి శాంతి కోసం బెంగుళూరు వచ్చారు. గుర్రాజుది బెంగుళూరు. యువకుడు. బెంగుళూరులోనే సెటిలయిన తెలుగు కుటుంబం వారిది. రాజమండ్రిలో బంధువులు కూడా వున్నారట. వ్యాపారంలో కుదురుగా వుండటం లేదని యింట్లో పెద్దవాళ్ళు వస పెడుతున్నారని వాళ్ళతో పోట్లాడి ఎక్కడికి వెళుతున్నాడో చెప్పకుండా వచ్చాడట.

మొత్తం మీద విశ్వవాతావరణం నెలకొని వుంది. మేమంతా ఒకరికొకరం పరిచయమయ్యాము. కనిపించినప్పుడు పలకరింపులు, నమస్కారాలు, అందరమూ రోజూ ఉదయం, మధ్యాహ్నం, రాత్రికి వచ్చి ఆ మెస్సులోనే తింటున్నాం. దాదాపు అందరూ ఒకే సమయానికి చేరే వాళ్లం.

• మా అందరినీ కలిపే ఇంగ్లీషులోనే పిచ్చాపాటీ మాట్లాడుకునే వాళ్లం. ఎవరైనా ఒకరు ఏదైనా విషయం చెపితే దాన్ని గురించి ఎవరికి తోచినట్టు వాళ్ళు కామెంట్ చేసే వాళ్ళం.

ఒకరోజు ఎన్నికల ఫలితాల మీదికి మా సంభాషణ మళ్ళింది.

– రావూజీ, ఈసారి వాజ్‌పాయ్ ప్రధాని కావడం తప్పదు అన్నాడు బసవణ్ణ.

– అపర చాణుక్యుడు మా నరసింహారావు అంత తేలికగా రానిస్తాడా అన్నా నేను.

– కాంగ్రెస్ మూడొంతులు గెలవదు. గెలిచినా నరసిమ్మారావు ప్రధాని కాడు. మా కరుణాకరన్ అవుతాడు అన్నాడు ఉన్నికృష్ణన్.

– రజనీకాంత్ దెబ్బతో ఈసారి జయలలిత ఔట్ అన్నాడు గుర్రాజు.

– మొన్న ఇక్కడికి వచ్చిందిగా జయలలిత. సభకు అసలు జనమే రాలా, ఆ పెళ్ళితో జనానికంతా తెలిసిపోయింది అన్నాడు సంతానం.

ఇలా సాగే సంభాషణలు నిర్లిప్తంగా ఉద్వేగరహితంగా వుండేవి. నవ్వుకుంటూ వుండేవాళ్ళం. అంతే.

ఆ మెస్సుకి గడ్డమున్న మరో ముసలాయన వస్తూ వుండేవారు. మౌనంగా అందరి మాటలు వినడమే గానీ ఏమీ మాట్లాడే వారుకారు. ఓసారి ఒంటరిగా వున్నప్పుడు ఆయన సంగతులు కనుక్కున్నా. ఆయన లక్నో నించి వచ్చారు. పేరు హఫీజ్ సయ్యద్. యు.పి. సెక్రటేరియట్‌లో సెక్రటరీగా పనిచేసి రిటైరైన

ఐ.ఎ.ఎస్. ఆఫీసర్. రమణ భగవాన్ ఫిలాసఫీతో ఇన్‌స్పైర్ అక్కడికి వచ్చారట. బాగా తెలిసినవాడు. ఆయనను విడిగా కలిసినప్పుడు ఐన్‌స్టీన్ సాపేక్షతా సిద్ధాంతం, బిగ్ బేంగ్ థియరీ, హాకిన్స్ రాసిన 'కాలం పుట్టుపూర్వోత్తరాల' గురించి, యూనిఫైడ్ థియరీ అన్వేషణ గురించి, యింకా తత్వశాస్త్ర విషయాలెన్నో మాట్లాడేవారు. ఆధునిక సైన్సు, తత్వశాస్త్రాన్ని బలపరుస్తోందని వివరించేవారు.

ఎలా పరిచయమయిందో కలకత్తానించి వచ్చిన అపర్ణకు వీరు బాగా పరిచయమయ్యారు. మేము ముగ్గురమూ వున్నప్పుడు అపర్ణ రవీంద్రుని గీతాంజలి గేయాలను బెంగాలీలో పాడేది. అపర్ణ తండ్రి తెలుగువారు. కలకత్తాలో బ్యాంకులో ఉద్యోగం. అక్కడే అపర్ణ తల్లిని, బెంగాలీ ఆమెను ప్రేమించి పెళ్ళి చేసుకున్నారట. అపర్ణ మేనత్త మదనపల్లిలో వుంటే ఆమె దగ్గరికొచ్చింది. అపర్ణ తెలుగు, బెంగాలీ, హిందీ, ఇంగ్లీషు భాషల్లో మాట్లాడగలదు.

ఒకరోజున బసవణ్ణ, ఉన్నికృష్ణన్‌తో ఈరోజు బక్రీద్ కదా, బకరీ (మేక)ని 'ష్' అని నవ్వుతో చూపుడు వేలును అడ్డంగా కత్తితో కోసినట్టు వూపాడు.

ఎదురుగా హపీజ్ సయ్యద్, ఆయన ప్రక్కన అపర్ణ వున్నారు.

– అంటే మేకని పేల్చే వాజపేయ యజ్ఞమన్న మాట అన్నాను నేను.

– రావూజీ, అన్యాయంగా మాట్లాడుతున్నారు. మన యజ్ఞాలతోనా దాన్ని పోల్చడం అన్నాడు బసవణ్ణ.

ఆలా ఆలా ఆల్‌కబీర్‌లో గోవధల దాకా వచ్చింది విషయం.

– వాజ్‌పాయ్ ప్రధానిగా వస్తే చేసే మొదటి పని గోహత్యలను నిషేధించటమే అన్నాడు బసవణ్ణ.

– కాశీ, బృందావనాల సంగతేమిటి మరి అన్నాడు గుర్రాజు.

– ప్రభుత్వం స్థిరపడిన తర్వాత వాటి సంగతీ చూపిస్తాం అన్నాడు బసవణ్ణ తీవ్రంగా

– రుగ్వేద ఆర్యులు గోమాంసం తినేవారట అన్నా నేను. ఇంతకుముందు అన్న గోహత్యానిషేధం సంగతే వాలో మెదులుతోంది.

బసవణ్ణ:– ఎవరు చెప్పారండీ మీకు

నేను:– 'రుగ్వేద ఆర్యులు' అని రాహుల్ సాంకృత్యాయన్ రాశాడు. అందులో వుంది.

మెహతా:– వాడెవడో గిట్టనివాడు రాసుంటాడు. వేదాలలో అటువంటిదేమీ లేదు.

నేను:– రుషులు అతిథులుగా వస్తే అవుదూడలను కోసి మర్యాద చేసేవారట. అప్యాయంగా పెంచుకున్న ఆవుదూడల్ని చంపటానికి కారకులైన రుషుల్ని 'గోఘ్నులు' అనేవారట చిన్నపిల్లలు.

బసవణ్ణ:– అవన్నీ అబద్ధాలే

గుర్రాజు:– వేదాలు తెలిసిన పండితుల్ని కనుక్కుంటే తెలుస్తుంది గదా

జయదేవ్:– వేదం బట్టీయం వెయ్యడమే గాని మన వేద పండితులకి దాని అర్థం తెలియదు. అరవ పండితులయితే


"అనుక్షణం దీపావళి సంబరాలు ఆడంబరంగా అంటూ జరుపుకోవాలనే శుభాకాంక్షలతో"

పవిత్రభవ!

ఆధ్యాత్మిక రంగమున భ్రాంతులను తొలగించి క్రాంతి ద్వారా విశ్వకళ్యాణము గావించుటకై, దివ్య అలౌకిక ప్రేమద్వారా సత్య గీతాజ్ఞాన సందేశం ఇచ్చుటకై ఆ సర్వేశ్వరుడు, పరమపిత శివపరమాత్మ ప్రజాపిత బ్రహ్మ ద్వారా ఈశ్వరీయ విశ్వవిద్యాలయము స్థాపనచేసి నేడు దిగజారుతున్న నైతిక ప్రమాణములను పెంచి, మూఢ ఆచారములు, అంధ విశ్వాసములు తొలగించి సత్యజ్ఞానము ద్వారా మానవులను దివ్యమొనర్చే కర్తవ్యము చేయుచున్నారు. జాతి, మత, కుల, వర్గ, వర్ణ, లింగ, వయోభేదములకు ప్రాధాన్యం లేక సర్వమానవులు నిరాకారుడు, సర్వోన్నతుడు అయిన పరమాత్మ సంతానంగా సహజ రాజయోగ శిక్షణ ద్వారా మానవుల మానసిక పరివర్తన ద్వారా వారు ఆత్మోన్నతికి, ఈ భువిలో అతి త్వరలో రాబోతున్న కృతయుగ ఆది సనాతన దేవీదేవతా ధర్మ స్థాపన కర్తవ్యము ఆ సర్వేశ్వరుడు ఈ సంస్థ ద్వారా చేయుచున్నారు. పాలలో పంచదార కలిపి ఇచ్చినపుడు మీ కండ్లకు కనిపించుననది పాలుమాత్రమే. కాని ఆ పాలు త్రాగినపుడు పంచదార యొక్క తీపి అనుభవం అవుతుంది. అదేవిధంగా తెల్లనివన్నీ పాలు కాదు. భగవంతుని గురించి అనుభవాత్మకముగా తెలుసుకోవాలి. ఆ అనుభవములోనే అమృతమున్నది. దీనిని పరిశీలించి సత్యము గ్రహించండి. "ఆత్మానుభూతి

రాజయోగీభవ!

ద్వారా ఈశ్వరానుభూతి" పొందుచూ జీవితాన్ని నిత్య దీపావళిగా మార్చుకోవాలంటే ఈ రాజయోగ సాధన చాలా అవసరం అందరూ భగవంతులే అనుకొని కావాలని ప్రయత్నంచేస్తే దారి తప్పిన ప్రయాణికుల్లా గమ్యం చేరలేరు. మా సంస్థ ద్వారా మీరు ఈశ్వరానుభూతి పొంది అమరులు కండి. 'నహి జ్ఞానేన సదృశం' జ్ఞానం లేనిదే ఏమీ చూడలేము.

పరమాత్ముని దివ్యనామము త్రిమూర్తి శివుడు. దివ్యస్వరూపము, నిరాకార జ్యోతిర్బిందు స్వరూపము, జ్ఞాన, ప్రేమ, ఆనంద సాగరుడు, పతిత పావనుడు, గీతాజ్ఞానదాత, ముక్తి– జీవన్ముక్తి ప్రదాత అయిన ఆ సదాశివుని నుండి మీ దైవీ వారసత్వమును పొంది ప్రతి రోజూ నిత్య నూతన దీపావళి జరుపుకోవడానికి మీరు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని పట్టణాలలో వున్న మా ఈశ్వరీయ సేవా కేంద్రాలను దర్శించండి.

• ఈ విశిష్ట సంస్థతో సంబంధముంచుకొని ప్రయోజనము పొందుటకు అందరికీ ఇదే ఈశ్వరీయ శుభ ఆహ్వానము •

ఈశ్వరీయ సేవలో


"బ్రహ్మకుమారీస్" శివదర్శిని ఆర్.టి.సి. కాంప్లెక్స్ వద్ద, తాడేపల్లిగూడెం–534 101

## 'గుమ్మడి'కాయ

ఒకసారి విశ్వనాధవారు వ్రాసిన 'శివార్పణం' పద్యకావ్యం అంకిత సభ ఏర్పాటైంది. ఆ సభ జరుగుతుండగా నిర్వాహకులు ఇలా ప్రకటన చేశారు. "ఇప్పుడు శ్రీవిశ్వనాధవారిని శ్రీగుమ్మడి పుష్పమాలాలంకృతులను చేస్తారు!" వెంటనే సినీ నటుడు గుమ్మడి వెంకటేశ్వరరావు లేచి విశ్వనాధ వారికి పూలమాల వేశారు. దానికి ఆయన "గుమ్మడంటే ఈయనా, నేనింకా నాకేదో గుమ్మడికాయ బహుమానంగా ఇస్తారనుకున్నానే" అని జోక్ పేల్చారు!

—సేకరణ: చెన్నాప్రగడ





## అన్నము

ఒకానొక తెలుగు పంతులుగారికి 'అన్నము' అనే పదం సంస్కృత భాషకు చెందినదా, తెలుగు భాషకు చెందినదా అనే సందేహమొచ్చి విశ్వనాధవారిని అడిగాడు.

అప్పుడాయన "అదికూడా తెలియని నీవు అన్నమెలా తింటున్నావయ్యా" అని పరిహాసాలాడారు.

—సేకరణ: చెన్నాప్రగడ

సంస్కృతంలో 'జఠరం' అని వుంటే 'శడరం' అని చదువుతారు.

అపర్ణ:– అంకుల్, ఆర్యులు గోమాంసం తినడం నిజమేనా

గ్రేస్ కెల్లీ:– ఆర్యులూ, బీఫ్ యీటర్స్, రియల్లీ.

శాంటియాగోకి ఇంగ్లీషు సరిగా రాదు. సెబాస్టియన్ని అడిగితే ఈ సంగతులన్నీ స్పానిష్ భాషలోకి అనువదించి చెవుతున్నాడు. ప్రీస్టుగా ట్రైనింగ్ పొందటానికి స్పెయిన్ వెళ్ళాడు కేరళ నించి సెబాస్టియన్. ప్రపంచంలో ఇంగ్లీషు తర్వాత ఎక్కువగా మాట్లాడే భాషల్లో స్పానిష్ భాష ఒకటట.

ఇదంతా చూసి బసవణ్ణకి ఒంటికి కారం రాసినట్టయ్యింది. మన వాళ్ళల్లోనే 'చెప్పు'గాళ్ళుంటే ఏమి మాట్లాడతాం అన్నాడు.

సంతానం:– అందుకనే 'హిందూత్వ' ప్రవేశపెట్టబోతోంది.

గుర్రాజు:– అంటే సెక్యులరిజం పోయి హిందూ మతం రాజ్యమేలుతుందన్న మాట.

సంతానం:– 'హిందూత్వ' అంటే భారతీయత. అందులో మత ప్రసక్తి లేదు.

గుర్రాజు:– ఆ మాటే ఏడవొచ్చుగా

జయదేవ్:– మరి హిందువుల ఓట్లు ఎలా వస్తాయి.

గుర్రాజు:– అయితే ముస్లింలని, క్రైస్తవులని దేశంలో వుండనివ్వరా.

బసవణ్ణ:– వాళ్ళ మనసులు అసలు ఈ దేశంలో లేవు.

నేను:– జపాను, చైనా మొదలైన దేశాల ప్రజలు బుద్ధుడు పుట్టిన దేశమని ఇండియాను ఎంతో గౌరవిస్తారు.

గుర్రాజు:– (అందుకున్నాడు) అంత మాత్రం చేత వాళ్ళకి జాతీయతా భావం లేదా

జయదేవ్:– ఈ రోజు ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో· చూశారా, వాజ్‌పాయ్ ప్రధానిగా వస్తే దేశంలో హిందూ ఫాసిజం వస్తుందని న్యూయార్క్ టైమ్స్ వ్యాఖ్య.

బసవణ్ణ:– వాళ్ళు ఎన్నైనా రాస్తారు. మనకు నేషనల్ స్పిరిట్ వుండాలి.

గుర్రాజు:– ఆ ఫాసిజమంటూ వస్తే ఒక్క ముస్లింలు, క్రైస్తవులే కాదు. హిందువులలోని కింది వర్ణాల వారంతా బాధపడాల్సిందే.

బసవణ్ణ మొహం కందగడ్డయ్యింది. చెయ్యి కడుక్కుని బయటికెళ్ళబోతూ అజ్ఞానులకెవరు చెప్పగలరు అనుకుంటూ గబగబా బయటికెళ్ళిపోయాడు.

ఆయన వెళ్ళిపోయిన తర్వాత 'ఇందులో పూర్ణజ్ఞానులెవరూ లేరు' అన్నాడు గుర్రాజు.

ఎందుకొచ్చిన వివాదమండీ అన్నాడు జయదేవ్.

అంతా ఇక మారు మాట్లాడకుండా గంభీరంగా వెళ్ళిపోయారు. రోజూ వున్న జోవియల్ మూడ్ లేదు.

ఆ సాయంత్రం కొండ పాదంలో ఒంటరిగా కూర్చుని వున్నా. సంతానం, బసవణ్ణ నా దగ్గరికొచ్చి తాపీగా కూర్చున్నారు.

బసవణ్ణ:– మీరు కూడా వాళ్ళను వెనకేసుకొచ్చి మాట్లాడటం బాగుండలేదు రావుజీ.

పొద్దుటి సంగతి గురించి మాట్లాడుతున్నాడనుకుని 'ఇందులో వెనక వేసుకురావడమేముంది ఏదో మాట చెల్లగా మాట అనుకున్నాం' అన్నాను నేను.

సంతానం:– భగవద్గీతలో ఏం చెప్పాడు. గుణాన్ని బట్టి వర్ణం వస్తుంది. మన పూర్వీకులు, మన తల్లిదండ్రులు సత్వగుణ సంపన్నులు. అందుకనే మనం బ్రాహ్మలుగా పుట్టాం.

మనం అంటున్నాడేమిటి అనుకుని ఆ సంగతి అలా వుంచి 'బ్రాహ్మల్లో రజోగుణం, తమోగుణం వున్నవాళ్ళు లేరా' అన్నాను.

బసవణ్ణ:– ఉండానికి వీల్లేదు.

నేను:– అసలు చాతుర్ వర్ణ్యం మయా సృష్టం... ఇటువంటి శ్లోకాలు దొంగలు వాసాలట.

సంతానం:– వేదాల్లో పురుషసూక్తంలో బ్రహ్మముఖం నుంచి పుట్టిన వాళ్ళం మనమని అనలేదూ.

నేను:– యాడం స్మిత్ రాసిన హిస్టరీలో ఆ సూక్తాన్ని కూడా దొంగలు వాసం అని రుజువు చేశాడు.

బసవణ్ణ:– మొన్న రిజర్వేషన్ సంగతి వస్తే కూడా అలాగే వ్యతిరేకంగా మాట్లాడారు.

సంతానం:– బ్రాహ్మల్లో బీదవాళ్ళు లేరా? ఆర్థికంగా వెనకబడ్డ వాళ్ళందరికీ రిజర్వేషన్ యివ్వాలి. 'అదీ న్యాయం'.

నేను:– అయితే భారతదేశంలో నూటికి తొంభై మంది ఆర్థికంగా వెనకబడ్డ వాళ్ళే. ఇక రిజర్వేషన్ ఏముంది. అప్పుడు ఈ వ్యవస్థే మారి ఏ సోషలిజమో రావాలి.

సంతానం:– వచ్చిన దేశాల్లో వెనక్కుపోతూ వుంది గాని మనకెక్కడొస్తుంది.

నేను:– రిజర్వేషన్ ఉద్దేశ్యమేమిటంటే వేలాది సంవత్సరాలుగా సాంఘికంగా, సాంస్కృతికంగా విద్యా విషయకంగా, ఆర్థికంగా

## చైతన్య దీపావళి



దీపావళి! తొలగించుము
పాపావళి విలయతాండవమ్మొనరించెన్
మా పుణ్య భూమియందున
ఏ పారగ స్వార్థచింత ఎల్లరిలోనన్
కంచె చేను మేసె; వంచన అగ్ర తాం
బూల మందుకొనెను; బుద్ధి గడ్డి
తినెను; మేడలెన్నొ దివిని చుంబించెను;
గుడిసెలు కృశించి క్రుంగిపోయె
అవని మట్టుపెట్టు అణ్వస్త్రజాలమ్ము
వద్దనున్నవారె వద్దు కూడ
దనుట అణుపరీక్ష హాస్యాస్పదము కాదె?
కొంగ జపమువంటి కుట్ర కాదె?
ప్రగతి సాధమ్మునకగు ధర్మము పునాది
నేతి బీరకాయగ మారె నీతి నేడు
అంతమొందించ అక్రమధ్వాంతమును ప్ర
జాంతరంగ చైతన్య దీపావళి వలయు

— పి. వేణుగోపాల్


వెనుకబడిన జాతులకు ఒక ఊవు యివ్వాలని.

బసవణ్ణ:– ఒక్క మార్కు వచ్చిన వారికి రిజర్వేషన్, తొంభై మార్కులు వచ్చిన వాడికి అసలు లేదా.

సంతానం:– ప్రతిభ లేకుండా ఆ ఒక్క మార్కు వచ్చినవాడు డాక్టరయితే ఏమవుతుంది.

నేను:– ఆ మార్కులు వెయ్యడంలో కూడా మోసముంది భాయీ, ఎమ్‌సెట్ రేంకులు ఎలా వస్తున్నాయో చూస్తున్నారుగా.

ఇద్దరూ ఒక్కసారే లేచారు. మీతో మాట్లాడటం శుద్ధ దండగ. ప్రతిదానికీ ఎడ్డెమంటే తెడ్డెమంటారు అనుకుంటూ నా వంక చూడకుండా నడిచిపోతున్నాడు బసవణ్ణ. అతన్ని అనుసరించి కొంతదూరం పోయి వెనక్కి తిరిగి నా వంక అదేపనిగా చూస్తున్నాడు సంతానం.



నిర్ఘాంతపోయి చూస్తున్న నేను ఇదుగో ఒక్క మాట విని వెళ్ళండి అని కేకేశా. వినిపించుకోలా. నేను దళితుడనని చెప్పే అవకాశమే ఇవ్వకుండా దూసుకుపోయారు. ఇంతకీ నన్ను కూడా బ్రాహ్మడి కింద ఊహించుకున్నారు. నేను ఎర్రగా, మెత్తగా వుండటం, మాటల మధ్య సంస్కృత శ్లోక పాదాలు ఉదహరించడం బహుశా వాళ్ళలా ఊహించుకోడానికి ఆస్కారమిచ్చి వుండవచ్చు.

ఒకరోజు జయదేవ్‌తో బసవణ్ణ అన్నాడు. 'మెహతా దగ్గర మంచి రూం కుదురుస్తానని రెండు వందలు తీసుకున్నాడట గుర్రాజు. రూము కుదర్చలా, డబ్బు తిరిగి యివ్వలా ఎక్కడికి పోతై శూద్రబుద్ధులు.'

ఈ సంగతి జయదేవ్, గుర్రాజును అడిగాడు. దానికి గుర్రాజు సంజాయిషీ యిచ్చాడు.

మధ్యాహ్నం మెస్సులో మాట్లాడకుండా ముభావంగా భోజనం చేసి గబగబా బయటకు వెళ్ళిపోయాడు బసవణ్ణ. అతన్ని అనుసరించి గుర్రాజు వెళ్ళాడు. బయట బసవణ్ణతో గుర్రాజు అన్నాడు 'మెహతాజీ'కి డబ్బు ఎగ్గొట్టానన్నావట'

బసవణ్ణ:– అవును. మన అమ్మా, నాన్నలని బట్టే మన బుద్ధులు.

అరేయ్! నా అమ్మ అంటావురా అని ఫెళ్‌మని కొట్టాడు బసవణ్ణని గుర్రాజు. బసవణ్ణ గుర్రాజు కలబడ్డారు. ఇద్దరూ కిందబడి దొర్లుతున్నారు. బసవణ్ణ పెదిమ పగిలి రక్తం కారుతోంది. ఈ గోలకి మేమంతా బయటకు వచ్చాం. మెస్ నడిపే నటరాజన్ వాళ్ళిద్దర్నీ విడదీశాడు. బసవణ్ణకి బట్టల మీద రక్తం. ఇంక మా వంక చూడకుండా గబాగబా నడిచిపోతున్నాడు బసవణ్ణ. అందరం నిర్ఘాంతపోయి చూస్తున్నాం. అప్పుడు బయటికి వస్తున్నారు అపర్ణ, హఫీజ్ సయ్యద్ కలిసి, జయదేవ్ అందరి ముందూ మెహతాని అడిగాడు 'మెహతాజీ, గుర్రాజు మీకు రెండు వందలు ఎగ్గొట్టాడా?'

మెహతా:– లేదే. మొన్న సాయంత్రం రూము కూడా కుదిర్చిపెట్టాడు. అద్వాన్సుగా ఆ రెండొందలూ యిచ్చాం.

నేను:– ఏమైనా పెద్దవాణ్ణి అలా కొట్టవచ్చునా గుర్రాజుగారూ!

గుర్రాజు:– రావుజీ, నీయమ్మ అనేటప్పటికి నా కడుపు మండిపోయింది (తెలుగులో అన్నాడు)

ఏం జరిగింది అన్నాడు ఇదంతా తెలియని ఉన్నికృష్ణన్. నాకు పనుంది అనుకుంటూ వెళ్ళిపోయాడు సంతానం. జయదేవ్ అందరికీ సంగతంతా వివరించాడు ఇంగ్లీషులో. సెబాస్టియన్, శాంటియాగోకి స్పానిష్‌లో నెమ్మదిగా సంగతి చెప్పాడు. గ్రేస్ కెల్లీ, హఫీజ్ సయ్యద్, అపర్ణలతో సహా అందరమూ కొంచెం సేపు అక్కడే నిలబడిపోయాం. ఎవరూ ఏమీ మాట్లాడటం లేదు. ఇంగ్లీషు తెలియని అపర్ణ మేనత్త ఇదంతా అర్థంగాక కంగారుగా చూస్తోంది. ఇక కదలబోతూ నన్ను చూసి 'ఏ అవురా బావా' అంది అపర్ణ. దాని అర్థం మా యిద్దరికీ తెలుసు. నేను కూడా వారి వెంట నడిచాను.

'ఏ' అంటే మరాఠీలోనూ, 'ఆ' అంటే హిందీలోనూ, 'వుర్' అంటే మళయాళం లోనూ, 'రా' అంటే తెలుగులోనూ, 'బా' అంటే కన్నడంలోనూ, 'వా' అంటే అరవంలోనూ రమ్మని అర్థం.

తర్వాత గుర్రాజు, సంతానం కూడా కనబడలేదు బసవణ్ణలాగే. రెండు రోజుల తర్వాత హఫీజ్ సయ్యద్, అపర్ణ, అపర్ణ మేనత్త, గ్రేస్ కెల్లీ కలిసి కన్యాకుమారి వెళ్ళారు.

నాలుగైదు రోజులకు మెహతా, ఉన్నికృష్ణన్, శాంటియాగో, సెబాస్టియన్, జయదేవ్ నాకు వీడ్కోలిచ్చారు. జయదేవ్ నాకు ఆత్మీయుడై పోయాడు. నా పుస్తకాన్ని కన్నడంలోకి అనువాదం చేస్తా అంటున్నాడు.